సంపుటి :02 సంచిక :123 పేజీలు :05

వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శుక్రవారం 04, జులై 2025

## మరిపెడలో ప్రైవేట్ క్లినిక్ సీజ్

- వైద్యం చేయడానికి అతడే అనర్హుడు అతనికింద నలుగురు కాంపౌండర్లు
- మోతాదుకు మించి ఇంజక్షన్లు, గ్లూకోజులు ఎక్కిస్తున్నారనే ఆరోపణలతో తనిఖీలు
- ప్రథమ చికిత్స కేంద్రాల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్న ప్రాక్టీషనర్లు

02

## అధిక ధరలకు విక్రయిస్తే కేసులు

వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీలో ఎరువుల తనిఖీ చేసిన కలెక్టర్

02





# బీసీలకు న్యాయం.. రైతులకు భరోసా

## బీసీ రిజర్వేషన్ల అమలుకు కృషి చేస్తాం

- కులగణన చేపట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణ
- కార్యకర్తల కృషితోనే తెలంగాణలో అధికారంలోకి కాంగ్రెస్
- రైతు సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యం
- సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కష్టపడి పనిచేశారు..
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి
- ప్రజల ఆశీస్సులతో పాలన సాగిస్తున్నాం: సీఎం రేవంత్ రెడ్డి

05

"బీసీలకు న్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కర్తవ్యంగా భావిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది. రైతుల సంక్షేమానికి మేమే కట్టుబడ్డాం. గిగ్ వర్కర్లకు హక్కులు, యువతకు ఉద్యోగాలు, పేదలకు మద్దతు – ఇవన్నీ మా పాలనలోనే సాధ్యమయ్యాయి. తెలంగాణ ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చాం. కార్యకర్తలే కాంగ్రెస్ విజయానికి బలం" అంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన 'సామాజిక న్యాయ సమరభేరి' సభ వేదికగా వారు మాట్లాడారు. తెలంగాణలో కులగణన చేపట్టిన తొలి రాష్ట్రంగా చరిత్ర సృష్టించిన ప్రభుత్వం తమదేనని, ఏడాదిలోనే కులగణన, ఎస్సీ వర్గీకరణను పూర్తి చేసి దేశానికి ఆదర్శంగా నిలిచామని నేతలు చెప్పారు. - అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

## 'స్థానిక' పోరులో సత్తా చాటాలి

- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా...
- విభేదాలు పక్కన పెట్టి ఐక్యంగా ఉండాలి
- పాత, కొత్త వారు ఒక్కటవ్వాలి..
- పార్టీ అంతర్గత అంశాలను బయట ప్రకటించొద్దు..
- ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే
- గాంధీభవన్‌లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం

04

మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజీ సమీపంలో 563 జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నాయి. ఫలితంగా లారీల క్యాబిన్లలో మంటలు చెలరేగి, అందులో చిక్కుకున్న ఇద్దరు డ్రైవర్లు, ఒక క్లీనర్ సజీవ దహనమయ్యారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. - అక్షరదర్బార్, మరిపెడ

03

## ముగ్గురు సజీవ దహనం

మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం ఢీకొన్న రెండు లారీలు





## జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

పోలీస్ డ్యూటీ మీట్ ముగింపు కార్యక్రమంలో సీపీ సన్ ప్రీత్ సింగ్

04



## రోగుల పట్ల శ్రద్ధ వహించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- కడిపికొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ

03



## ఈ-బైక్ షోరూం ప్రారంభం



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి:మొగుళ్లపల్లి మండల కేంద్రంలో లలిత ఈ బైక్ షోరూంను ఎస్ఐ బొరగాల అశోక్ శుక్రవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మండల కేంద్రంలో తొలిసారిగా ఎలక్ట్రిక్ బైక్ షోరూం ప్రారంభం కావడం సంతోషంగా ఉంది. మండల ప్రజలు పొల్యూషన్ రహిత వాహనాలను ప్రోత్సహిం చాలి," అని తెలిపారు.షోరూం యజమాని గాజుల సాయిరాంను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల ఏఎంసి వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ, మాజీ ఎంపీటీసీ మందస్వామి, కాంగ్రెస్ జిల్లా నేతలు తక్కల్లపల్లి రాజు, గజ్జి రాజకుమార్, రామారావు, కృష్ణారెడ్డి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు నిరంతర ప్రక్రియ : ఆర్డీవో




అక్షర దర్బార్, పరకాల: ఓటరు నమోదు ఒక నిరంతర ప్రక్రియగా జరుగుతుందని పరకాల ఆర్డీఓ డా. నారాయణ తెలిపారు. 18 ఏళ్లు పూర్తి చేసిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని BLOలు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. పరకాల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళా శాలలో తహసిల్దార్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఎన్నికల శిక్షణ సమావేశం జరిగింది. బూత్ అధి కారులు ఓటర్ నమోదు, తొలగింపు, మార్పు ప్రక్రియల్లో జాగ్రత్తగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సూర్యప్రకాష్, సీనియర్ అసిస్టెంట్ భద్రయ్య తది తరులు పాల్గొన్నారు.



### మరిపెడలో అనుమతి లేని

# ప్రైవేట్ క్లినిక్ సీజ్



- అనుమతి లేకుండా నిర్వహిస్తున్న క్లినిక్
- వైద్యం చేస్తున్న అర్హత లేని వ్యక్తి
- అయన కింద నలుగురు కాంపౌండర్లు
- మోతాదుకు మించి ఇంజక్షన్లు, గ్లూకోజులు
- ప్రథమ చికిత్స కేంద్రాల పేరుతో అక్రమ వైద్యం

అక్షరదర్బార్, మరిపెడ:మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో అనుమతులు, అర్హతలు లేని వ్యక్తి నడుపుతున్న ప్రైవేట్ క్లినిక్ పై జిల్లా వైద్యాధికారి డాక్టర్ భూక్య రవి రాథోడ్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేసి సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో బయటపడ్డ వివరాలు స్థానికు లను ఒక్కసారిగా షాక్ కు గురి చేశాయి. తనిఖీ సందర్భంగా క్లినిక్ లో అనుమతుల్లేని వైద్యులు చిన్నపి ల్లల నుంచి వృద్ధుల వరకు రోగులను ఇన్ పేషంట్లుగా ఉంచి వైద్యం చేస్తున్నారు. క్లినిక్ యజమాని ఏ అర్హతలు లేని వ్యక్తి అయినప్పటికీ తనకింద నలుగురు కాంపౌండ ర్లను పెట్టుకుని నిత్యం అధిక మోతాదులో ఇంజక్షన్లు, పొటాషియం-సోడియం గ్లూకోజు డ్రిప్పులు ఇస్తున్నట్టు తేలింది. ఐదు సంవత్సరాల చిన్నపాపకు సాధారణ స్థాయి కన్నా నాలుగురెట్లు అధిక లెవెల్స్ ఉన్నా, అది పిడియాట్రిక్ నిపుణుడికి సంబంధించిన చికిత్స అయిన ప్పటికీ, ఇక్కడే వైద్యం కొనసాగిస్తున్నారు. క్లినిక్ లో "మూడు గోళీలు- ఆరు సూదులు" విధానంలో వైద్యం చేస్తున్నారని, అది తక్షణమే ప్రాణహానికి దారితీయవ చ్చని అధికారులు హెచ్చరించారు. చిన్న జ్వరం వచ్చినా కార్పొరేట్ స్థాయిలో చికిత్స చేస్తున్నట్టు చెప్పి వేలల్లో బిల్లులు వేస్తున్నారని సమాచారం.

### గిరిజనుల అమాయకత్వం లక్ష్యంగా:

మరిపెడ ప్రాంతంలో అధిక సంఖ్యలో గిరిజనులు ఉండటంతో, వారు అనుకూలంగా ఏ వైద్యం అయినా నమ్ముతారని, ఇదే అవకాశం చూసుకుని ఇలాంటి ప్రాక్టీషనర్లు రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతు న్నారు. పెద్ద పెద్ద బిల్డింగులు, బోర్డులు పెట్టుకుని అన్ని రకాల చికిత్సలు చేస్తామని ప్రచారం చేస్తున్నారు. కాస్త ప్రమాదకర స్థితి వస్తే, మళ్లీ ఇంకో ఆసుపత్రికి పంపిస్తు న్నారని బాధితులు తెలిపారు.

### ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

"అమాయకుల అవగాహనలేని పరిస్థితిని దారుణంగా వాడుకుంటున్నారు. కేవలం డబ్బు కోసం ఇలాంటి అక్రమ క్లినిక్లు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతు న్నాయి. ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుని వీటిని మూసివేయాలి," అని స్థానికులు కోరుతున్నారు. తనిఖీలు చేసిన తర్వాత జిల్లా వైద్యశాఖ, పోలీసులు పరి స్థితిని సమీక్షించి మరిన్ని దాడులకు సన్నాహాలు చేస్తున్నారు. అనుమతులు లేకుండా వైద్యమనే పేరుతో జరుగుతున్న లూటీకి అడ్డుకట్ట వేయడం అవసరమని ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

### అర్హత లేకుండా వైద్యం చేస్తే చర్యలే

**జిల్లా వైద్యాధికారి భూక్య రవి**

ఎలాంటి అర్హతలు లేకుండా వైద్యం చేస్తూ అమాయకుల జీవితాలతో ఆటలాడిన వారిని ఉపేక్షించం. ఈ తరహా ప్రాక్టీషనర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం. జిల్లావ్యా ప్తంగా అనుమతుల్లేని క్లినిక్లపై తనిఖీలు ముమ్మరం చేస్తాం," అని ఆయన స్పష్టం చేశారు. అయితే సీజు సమాచారం తెలిసి పరిసర ప్రాంతంలోని ఇతర క్లినిక్లు ఒక్కసారిగా తాళాలు వేసి యజమానులు పరార య్యారు. నిజానికి, నేషనల్ హైవే వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారి వెంబడి ప్రతి పది అడుగులకు ఒక క్లినిక్ నిర్వహిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు

## అధిక ధరలకు విక్రయిస్తే కేసులు

- వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీలో ఎరువుల తనిఖీ చేసిన కలెక్టర్



అక్షరదర్బార్, సంగెం: రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే డీలర్లపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుం టామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచర్ల గ్రామంలోని వ్యవసాయ కోఆపరేటివ్ సొసైటీలో ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఎరువుల నిలువలు, స్టాకు రిజిస్టర్లు, గోదాం, తూకం యంత్రాలు, రసీదు పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతు లకు ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఎరువులను నిర్దేశించిన ధరలకు మాత్రమే విక్రయించాలని సూచించారు. దుకాణం ముందు స్టాకు నిల్వ, ధరల పట్టిక వివరాలు తప్పనిస రిగా ప్రదర్శించాలని, యూరియా, డీఏపీ, ఇతర ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని ఆదేశించారు. ఎరువులు, విత్తనా లు అధిక ధరలకు విక్రయిస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు అవసరం మేరకు యూరియా వాడాలని, అధిక నిల్వలు చేసుకోకూడదని రైతులకు సూచించా రు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యాకయ్య, తహసీల్దార్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## రోశయ్య ఆర్థిక సంస్కరణలు చిరస్మరణీయం

**-ఎంపీడీఓ ఆంజనేయులు**



అక్షరదర్బార్, పరకాల: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టి ఆర్థిక క్రమశిక్షణకు మార్గదర్శకంగా నిలిచిన రోశయ్య సేవలు చిరస్మ రణీయమని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజనే యులు అన్నారు.శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో రోశయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. "వారి ఆర్థిక సంస్కరణల వల్ల ప్రభుత్వాలు లోటు లేకుండా ప్రజలకు సుపరిపాలన అందించగలి గాయి," అని ఆంజనేయులు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ రమాదేవి, ఏపీఓ ఇందిర, పరకాల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సూర్యదేవర సదానందం, వాసవీ ఆలయం అధ్యక్షుడు తమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బొచ్చు చందర్, కాంగ్రెస్ నేత చిన్నాల గోనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- వరద సహాయక చర్యలపై జిల్లా కలెక్టర్ సమీక్ష
- ఫ్లడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశాలు



అక్షరదర్బార్, భూపాలపల్లి: వరదల నేపథ్యంలో జిల్లాలో ప్రజలకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పేర్కొన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో వరద సహాయక చర్యలపై రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, పశు సంవర్ధక, ఆర్డబ్ల్యుఎస్, ఇరిగేషన్, మున్సిపల్, విద్యా, అగ్నిమా పక శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదలు ఎపుడు సంభవిస్తాయో తెలియదని, యంత్రాంగం పూర్తిగా సన్నద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామాలు, మండలాల వారిగా వరద సహాయక చర్యలపై కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. ముంపు గ్రామాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటుపై తహసీల్దార్లను అడిగి తెలుసుకు న్నారు. ప్రతి మండలానికి ఫ్లడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల ఏర్పాటులో ప్రాధాన్యతగా ఫంక్షన్ హాళ్లు, రైతు వేదికలు, అవసరమైతే పాఠశాలలను ఉపయోగించాలని సూచించారు. ఇరిగేషన్ అధికారులు చెరువుల పటిష్ట తను పరిశీలించి, అవసరమైన రక్షణ చర్యలు చేపట్టా లని, చెరువు కట్టల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. 2022-23 వరద అనుభవా లను దృష్టిలో పెట్టుకుని ప్రజల రక్షణకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వరద నీరు రహదారులపై చేరిన సందర్భాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేసి, ప్రజల రాకపోక లను నియంత్రించాలని, తగు జాగ్రత్తలతో అత్యవసర సేవలు మినహా ప్రయాణాలు నిలిపివేయాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ అధి కారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశిం చారు. ప్రసవ సమయం దగ్గరలో ఉన్న గర్భిణీలను గుర్తించి ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందిం చాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. అత్యవ సర వైద్య సేవలకు. మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. అవసరమైన ఔషధాలు, అంబులెన్సులు సిద్ధంగా ఉంచాలని అన్నారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పని చేసి ప్రజల రక్షణకు పూర్తి స్థాయిలో కృషి చేయాలని కలెక్టర్ ఆదే శించారు. ప్రజలతో పాటు పశువుల రక్షణ కూడా చాలా ముఖ్యమని, వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల నుండి ఎత్తయిన ప్రదేశాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, డీఎస్పీ సంపత్ రావు, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, విద్యా, పంచాయతీ రాజ్, వైద్య, డీఆర్డీఓ, అగ్నిమా పక శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**–ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి**

అక్షర దర్బార్, దుగ్గొండి : విద్యార్థులు గుట్కా, గంజాయి, పొగాకు వంటి మత్తు పదార్థాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని దుగ్గొండి సబ్ఇన్స్పెక్టర్ రావుల రణధీర్ రెడ్డి సూచించారు. గిర్నిబావి మహాత్మ జ్యోతిబా పూలే బీసీ బాలుర గురుకుల పాఠశాలలో సైబర్ నేరాలు, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాటలు, నాటికల రూపంలో పోలీసులు మత్తు పదార్థాల ముప్పును వివరించారు. గంజాయి అమ్మిన లేదా వాడిన వారి సమాచారం కోసం 8712584473కి కాల్ చేయాలని, సైబర్ నేరాల నివేదికకు 1930 నంబర్కి సమాచారం అందించాలని సూచించారు. బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, వృద్ధ తల్లిదండ్రుల బాధ్యతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఓదెల మల్లయ్య, ఎఎస్ఐ నాగమణి, పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## మారిన డీసీసీ బ్యాంకు బ్రాంచి చిరునామా

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లా కేంద్రంలోని డీసీసీ బ్యాంకు ములుగు బ్రాంచి తహసీల్దార్ ఆఫీస్ కార్యాలయం రోడ్ నుంచి కూరగాయల మార్కెట్ రోడ్డుకు మార్చినట్లు బ్యాంకు మేనేజర్ ఇ తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 5వ తేదీ నుంచి ములుగు బ్రాంచ్ సేవలు కూరగాయల మార్కెట్ రోడ్ లో గల ఎక్సైజ్ ఆఫీస్ పక్కన మెయిన్ రోడ్ ఇంటి నెంబరు 6181 నుంచి నిర్వహించనున్నట్లు మేనేజర్ తెలిపారు. ఖాతాదారులు, ప్రజలు ఇక నుండి కొత్త చిరునామాలో ఏర్పాటుచేసిన బ్యాంకుకు రావాలని కోరారు.





## రోగుల పట్ల శ్రద్ధ వహించాలి

**–జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

అక్షరదర్బార్, కాజీపేట: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులు, గర్భిణుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం కడిపికొండ ప్రభుత్వ పీహెచ్సీకి ఆకస్మికంగా వచ్చి ఆయన విభాగాలను తనిఖీ చేశారు. ఓపీ రిజిస్టర్, మందుల నిల్వ, ల్యాబ్ రికార్డులు, ఇన్పేషెంట్ వార్డును పరిశీలించి అక్కడ చికిత్స పొందుతున్న మహిళతో కలెక్టర్ మాట్లాడారు. గర్భిణుల పర్యవేక్షణ, రెగ్యులర్ చెకప్, మందుల ఇండెంట్ వివరాలపై డాక్టర్ శ్రీదేవి నుంచి సమాచారం తీసుకున్నారు. "గర్భిణులు, రోగులకు అవసరమైన సేవలు నిరాటంకంగా అందేలా వైద్యులు, సిబ్బంది జాగ్రత్త వహించాలి," అని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, తహసీల్దార్ భావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో జేబు దొంగల హల్ చల్..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో దొంగలు హల్ చల్ చేశారు. శుక్రవారం రేగొండ మండలం జగ్గయ్యపల్లికి చెందిన రైతు బోయిన సారయ్య యూరియా బస్తాలు కొనేందుకు డబ్బులు తీసుకుని పరకాలకు రాగా పరకాల పాత ఏటీఎం సెంటర్ లో ఒక వ్యక్తి వచ్చి సదరు రైతును చిల్లర కావాలని అడగడంతో ఆ రైతు తన జేబులో ఉన్న రూ.1500 తీసి లెక్కిస్తుండగా నిందితుడు డబ్బులు తీసుకొని పారిపోయినట్లు బాధితుడు వాపోయాడు.

## జాతీయ స్థాయిలో ప్రతిభ చాటాలి

**–సీపీ సన్ ప్రీత్ సింగ్**

అక్షర దర్బార్, హనుమకొండ: జోనల్ డ్యూటీ మీట్లో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు జాతీయ స్థాయిలోనూ సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పిలుపునిచ్చారు. మూడు రోజులుగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో జరిగిన భద్రాద్రి జోనల్ డ్యూటీ మీట్ శుక్రవారం ముగిసింది. విభిన్న విభాగాల్లో – కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ప్రింట్స్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటో, వీడియోగ్రఫీ పోటీల్లో పోలీసులు నైపుణ్యం ప్రదర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ 31 పతకాలు (15 గోల్డ్ మెడల్స్) సాధించి అగ్రస్థానంలో నిలిచింది. భద్రాద్రి కొత్తగూడెం 19, మహబూబాబాద్ 17, ఖమ్మం 5 పతకాలు గెలుచుకున్నాయి.



"ఇలాంటి మీట్లతో వృత్తి నైపుణ్యం పెరుగుతుంది. రాష్ట్ర, జాతీయ స్థాయిలోనూ ఇదే ప్రతిభ చూపాలి," అని సీపీ సూచించారు. విజయవంతం చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు, ఏసీపీ శుభం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

- **ఢీకొన్న రెండు లారీలు**
- **మంటల్లో ముగ్గురు సజీవ దహనం**



అక్షరదర్బార్, మరిపెడ: మహబూబాబాద్ జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. శుక్రవారం తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. మరిపెడ మండలం ఎల్లంపేట స్టేజీ సమీపంలో 563 జాతీయ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నాయి. ఫలితంగా లారీల క్యాబిన్లలో మంటలు చెలరేగి, అందులో చిక్కుకున్న ఇద్దరు డ్రైవర్లు, ఒక క్లీనర్ సజీవ దహనమయ్యారు. మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. పోలీసుల కథనం ప్రకారం.. ఒక లారీ గ్రానైట్ లోడుతో కరీంనగర్ నుంచి ఖమ్మం వైపు వెళ్తుండగా, మరొక లారీ చేపల దానాతో విజయవాడ నుంచి వరంగల్ వైపు వెళ్తోంది. ఈ రెండు లారీలు ఎల్లంపేట స్టేజీ సమీపంలో ఢీకొన్నాయి. ప్రమాదానికి అతివేగం కారణం కావచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ప్రమాద సమయంలో లారీల్లో ఉన్న రాజస్థాన్కు చెందిన ఇద్దరు, వరంగల్ జిల్లాకు చెందిన ఒకరు మంటల్లో మరణించినట్లు గుర్తించారు. ఈ ప్రమాదం కారణంగా ఖమ్మం–వరంగల్ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. క్యాబిన్లలో సజీవదహనమైన మృతదేహాలను వెలికితీసి మార్చురీకి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**–ఏఈఓ అహ్మద్ రజా**



అక్షర దర్బార్, పరకాల: పోచారం గ్రామంలో రైతు గుర్తింపు కార్డు (ఫార్మర్ రిజిస్ట్రేషన్) నమోదు చేపట్టామని ఏఈఓ అహ్మద్ రజా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా ప్రతి పట్టాదారు రైతు 14 అంకెల ఐడి పొందాలని, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకంతో నమోదు కావాలని సూచించారు. రిజిస్ట్రేషన్ చేసిన రైతులకే కేంద్ర పథకాలు అందుబాటులో ఉంటాయని వివరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ అధికారి మిట్టపెల్లి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ బుడిమె రాజయ్య, ఇప్ప రాజేష్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా 'అల్లూరి' జయంతి వేడుకలు



అక్షర దర్బార్, చిట్యాల: భారత విప్లవ వీరుడు, మన్యం ప్రజల ఆరాధ్యుడు అల్లూరి సీతారామరాజు 128వ జయంతి వేడుకలు చిట్యాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. "బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ఆ మహనీయుడు నేటి యువతకు ఆదర్శంగా నిలవాలి," అని అన్నారు.కార్యక్రమంలో సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుర్రపు రాజేందర్, టీడీపీ రాష్ట్ర నేత దుడపాక సాంబయ్య, సలహాదారు సరిగొమ్ముల రాజేందర్, కోశాధికారి కనకం తిరుపతి, మండల ప్రచార కార్యదర్శి కట్కూరి రాజు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### ప్రైవేట్ స్కూల్స్ వాహనాలపై

## చర్యలు తీసుకోవాలి

**సిపిఐ(ఎంఎల్) ఫిర్యాదు**



అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: రూల్స్ కు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు నడుస్తున్న టాటా మ్యాజిక్ వాహనాలు, ఆటోలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆర్టీవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లిలో మూడు, ఇప్పలపల్లిలో ఒకటి, మండల కేంద్రంలో ఒకటిగా మొత్తం నాలుగు ప్రైవేట్ విద్యాసంస్థలకు సుమారు 25 టాటా మ్యాజిక్లు, ఒక ఆటో తరలింపు సేవలు అందిస్తున్నాయని తెలిపారు. ఈ వాహనాలకు బీమా, పొల్యూషన్ సర్టిఫికెట్లు లేకపోవడంతో పాటు డ్రైవర్లకు లైసెన్స్ కూడా లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు."ఒకవేళ ప్రమాదం జరిగితే విద్యార్థుల తల్లిదండ్రులు నష్టపోవాల్సి వస్తుంది. స్కూల్ యాజమాన్యం, వాహన యజమాన్యం బాధ్యత తీసుకునే పరిస్థితి లేదని, విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని వెంటనే చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.లేదంటే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐసా జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్, ఏఐసీసీటీయూ జిల్లా కార్యదర్శి కన్నూరి దానియేల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్



అక్షరదర్బార్, హసన్ పర్తి: హసన్ పర్తి మండలం నాగారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి ఏఎస్సై నందమాచారి, కానిస్టేబుల్ వెంకట్, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ అలువాల తేజస్వి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగులో రైతులను ప్రోత్సహించాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

అక్షరదర్బార్, హనుమకొండ: జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగులో రైతులను ప్రోత్సహించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగుకు తీసుకోవాల్సిన చర్యలు, రైతులకు ప్రోత్సాహంపై ఉద్యాన, వ్యవసాయ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల్లో ఆయిల్ పామ్ పంట సాగు గురించిన వివరాలను ఉద్యాన శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యతను రైతులకు అధికారులు తెలియజేస్తూ జిల్లాలో అధిక విస్తీర్ణంలో సాగయ్యే విధంగా కృషి చేయాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే ఆయిల్ పాం పంట సాగును వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు ప్రోత్సహించాలన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఉన్న ఆయిల్ పాం స్కీం ఈ సంవత్సరంతో ముగుస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశం అనంతరం ఉద్యాన శాఖకు సంబంధించిన బుక్ లెట్ కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, సెరికల్చర్ అధికారులు సంజీవరావు, వెంకన్న, మండల వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# 'స్థానిక' పోరులో సత్తా చాటాలి

- **జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కూడా...**
- **విభేదాలు పక్కన పెట్టి ఐక్యంగా ఉండాలి**
- **పాత, కొత్త వారు ఒక్కటవ్వాలి..**
- **పార్టీ అంతర్గత అంశాలను బయట ప్రకటించొద్దు..**
- **ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే**
- **గాంధీభవన్ లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏఎసీ) సమావేశం**

అక్షరదర్బార్, ప్రధాన ప్రతినిధి: కొత్త వారు.. పాత వారు అనే భేదాలు లేకుండా, పార్టీలో అందరూ కలిసి ఉండాలని, ఐక్యతతోనే విజయాలు సాధ్యమని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో శుక్రవారం ఆయన పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి నిర్వహించిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏఎసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికలు, జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన ఎత్తుగడలను సూచించారు. జై బాపు.. జై భీం.. జై సంవిధాన్ కార్యక్రమాలపై సమాలోచనలుచేశారు. పార్టీ అంతర్గత విషయాలను బాహాటంగా ప్రకటించడం సరికాదని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, ఇకనైనా ఆ పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు. పార్టీలో అంతర్గత విషయాలు ప్రతిపక్షాల విమర్శలకు దారి తీస్తాయని, కాబట్టి నేతలు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలకు నియమితులైన ఇన్‌చార్జ్ మంత్రుల పనితీరు బాగాలేదని, ఇకనైనా వారు విస్తృతంగా జనల్లోకి వెళ్లి పనిచేయాలని సూచించారు. పార్టీ సీనియర్ నేత వీ హనుమంతరావు (వీహెచ్) మాట్లాడుతూ.. కాంగ్రెస్‌లో కొత్త నాయకులు, పాత నాయకుల మధ్య సమన్వయం లేదని పేర్కొన్నారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారు పాతవారితో కలిసి నడవాలన్నారు. సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ పాల్గొన్నారు.

### - మరో పదేళ్లు మనదే అధికారం : సీఎం రేవంత్ రెడ్డి

**రాష్ట్రంలో మరో పదేళ్లు కాంగ్రెస్ పార్టీదే అధికారమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అధిష్ఠానం ఇచ్చిన పదవులను నేతలను మామూలుగా తీసుకోవద్దని, కష్టపడి పనిచేసి వాటిని నిలబెట్టుకోవాలని సూచించారు. తాను పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు 45 లక్షల సభ్యత్వాలు చేశానని గుర్తుచేసుకున్నారు. అధిష్ఠానం ప్రస్తుతం యువజన, విద్యార్థి సంఘాలతో పాటు డీసీసీ పదవులను పలువురికి కట్టబెట్టిందన్నారు. రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు పెరుగుతున్నాయన్నారు. మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికలు ప్రభావితం చేస్తాయన్నారు. పార్టీలో కొత్త నాయకత్వానికి 2029 ఎన్నికలు వేదిక అవుతాయని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య, ఉద్యోగ, ఉపాధి కల్పనలో విజయాలు సాధించామన్నారు. రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తుందన్నారు. కలిసికట్టుగా పనిచేసి పార్టీని అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు.**

### - కాంగ్రెస్ కు 90 సీట్లు వస్తాయ్ : పీసీసీ చీఫ్

**కాంగ్రెస్ తోనే సామాజికన్యాయం సాధ్యమని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గాంధీభవన్ లో జరిగిన టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, ఆ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ పార్టీ 90 స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సామాజిక న్యాయానికి కట్టుబడి అధిష్ఠానం బీసీ అయిన తనకు పీసీసీ చీఫ్ పదవి కట్టబెట్టిందని కొనియాడారు. మరో ఎస్సీ నేతకు స్పీకర్ పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించిందన్నారు. కొత్తగా నియమితులైన నేతలకు పార్టీ చక్కటి అవకాశం కల్పించిందని, ఆ అవకాశాన్ని వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.**

# 'బంధన్'కు డీఎంహెచ్ఓ షోకాజ్ నోటీసు

- **ఆస్పత్రి రిజిస్ట్రేషన్ ను ఎందుకు రద్దు చేయకూడదు?**
- **మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశాలు**

అక్షరదర్బార్, హనుమకొండ: బంధన్ ఆస్పత్రికి హనుమకొండ డీఎంహెచ్‌వో షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సదరు ప్రైవేటు ఆస్పత్రి రిజిస్ట్రేషన్‌ను ఎందుకు రద్దు చేయకూడదో మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని హాస్పిటల్ మేనేజ్‌మెంట్‌ను కోరారు. షోకాజ్ నోటీసు వివరాల ప్రకారం.. వరంగల్‌వాసి ఎల్.కృష్ణకు బంధన్ ఆస్పత్రిలో వైద్యులు గతేడాది ఫిబ్రవరి 12న అపెండిక్స్ ఆపరేషన్ చేశారు. దీనిపై బాధితుడు, పేషెంట్ ఎల్.కృష్ణ వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. సదరు ప్రైవేటు ఆస్పత్రిలో తనకు సర్జరీ చేయడంలో వైద్యుడు విఫలమయ్యారని, ఆస్పత్రిలో తనకు ట్రీట్‌మెంట్ సరిగా జరగలేదని, పోస్ట్ ఆఫ్ కేర్‌లో తీవ్ర నిర్లక్ష్యం జరిగిందని పేర్కొన్నాడు. ఈ క్రమంలో తాను ప్రాణాపాయ స్థితికి వెళ్లే పరిస్థితి రాగా, వెంటనే సదరు ఆస్పత్రి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ మెడికవర్ ఆస్పత్రికి వెళ్లినట్టు చెప్పారు. అక్కడ తనకు మరో సర్జరీ జరిగిందని, సుమారు 20 రోజుల పాటు వైద్యులు ట్రీట్‌మెంట్ చేశారని, రూ.14 లక్షలు అక్కడ తనకు ఖర్చయ్యాయని వెల్లడించారు.

ఈ నేపథ్యంలో సదరు బాధితుడి ఫిర్యాదు ఆధారంగా డీఎంహెచ్‌వో ఆఫీసు..'బంధన్'తో పాటు 'మెడికవర్' ఆస్పత్రుల నుంచి కేస్‌షీట్లను సేకరించింది. ఇరు ఆస్పత్రులకు సంబంధించిన కేస్ షీట్లను ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు ఎక్స్‌పర్ట్స్ పంపించింది. 'ఎంజీఎం' నిపుణులు వాటి ఆధారంగా నివేదికను సమర్పించారు. ఈ క్రమంలో సదరు ఆస్పత్రి రిజిస్ట్రేషన్‌ను తెలంగాణ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్(రిజిస్ట్రేషన్, రెగ్యులేషన్) చట్టం 2010, నియమనిబంధనలు 2011 ప్రకారం ఎందుకు సస్పెండ్ లేదా క్యాన్సిల్ చేయకూడదో.. మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆస్పత్రి యాజమన్యానికి డీఎంహెచ్‌వో స్పష్టం చేశారు.

# జిల్లాలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

**- ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్**

అక్షరదర్బార్, ములుగు: ములుగు జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని ఈ నెల 4 నుంచి 31వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ పి తెలిపారు. ఈ నేపథ్యంలో పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని ఆయన పేర్కొన్నారు. బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ పేర్కొన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



# డ్రంకెన్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

అక్షర దర్బార్, శాయంపేట : మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామానికి చెందిన కొలె మధుకర్ గత నెల 29 నాడు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో దొరికగా, శుక్రవారం రోజున శాయంపేట కోర్టు కానిస్టేబుల్ . రతీష్, అట్టి వ్యక్తి ని పరకాల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ అయిన కొప్పుల శంకర్ ముందు హాజరు పరచగా కొలె మధుకర్ కు ఒకరోజు జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించారు. మరో నలుగురు వ్యక్తులకు రూ.3100 జరిమానా విధించారు.

# తడి పొడి చెత్తను వేరుగా సేకరించండి

- బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్
- పోతన ట్రాన్స్ ఫర్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ

అక్షరదర్బార్, వరంగల్: తడి పొడి చెత్తను వేరుగా సేకరించాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. మహా నగర పాలక సంస్థ వరంగల్ ప్రాంతంలోని పోతన నగర్ లో నిర్వహిస్తున్న ట్రాన్స్ ఫర్ స్టేషన్ ను కమిషనర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ నిర్వహిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు అవసరం మేరకు యంత్రాలకు మరమ్మతులు చేయించేలా చూడాలని, ట్రాన్స్ ఫర్ స్టేషన్ ఆవరణ పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, స్వచ్ఛ ఆటోలు తడి పొడి చెత్తను వేయడానికి వీలుగా వేరుగా కంపార్ట్మెంట్లు ఉండేలా చూడాలని, కచ్చితంగా ప్రజల నుండి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించేలా ప్రోత్సహించి అవగాహన కలిగించాలని, ట్రాన్స్ఫర్ స్టేషన్ ను మరింత బలోపేతం చేసి చెత్త తరలింపులో వేగం పెరిగేలా చూడాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డా రాజారెడ్డి, ఇంచార్జి ఎస్ ఈ మహేందర్, ఎంహెచ్ ఓ డా రాజేష్, ఏఈలు సంతోష్ కుమార్, ఫణి, సానిటరీ ఇన్ స్పెక్టర్ శ్యామ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



అక్షర దర్బార్
www aksharadarbar.com
Voice of the people
శుక్రవారం
04.07.2025
05



# బీసీ రిజర్వేషన్ల అమలుకు కృషి చేస్తాం

- దేశంలో కులగణన చేపట్టిన మొదటి రాష్ట్రం తెలంగాణ
- కార్యకర్తల కృషితోనే తెలంగాణలో అధికారంలోకి కాంగ్రెస్
- రైతు సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం ప్రాధాన్యం
- సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కష్టపడి పనిచేశారు..
- ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి
- ప్రజల ఆశీస్సులతో పాలన సాగిస్తున్నాం: సీఎం రేవంత్ రెడ్డి

**అక్షర దర్బార్, హైదరాబాద్ :**
తెలంగాణలో త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు కృషి చేస్తామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన 'కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సమరభేరి' సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. దీనిలో భాగంగానే రైతు భరోసా పథకంలో భాగంగా రైతుల ఖాతాల్లో రూ.8,200 కోట్లు జమ చేసిందని గుర్తుచేశారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదని వివరించారు. గిగ్ వర్కర్ల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకొస్తుందన్నారు. దేశంలో తొలిసారి కులగణన చేపట్టింది తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. బీసీల రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తున్నదన్నారు. దేశ ఆర్థిక పరిస్థితిని ప్రధాని మోదీ ఛిన్నాభిన్నం చేశారని ఆరోపించారు. పాకిస్థాన్‌తో యుద్ధం చేయాలని 'ఆపరేషన్ సిందూర్'కు రాహుల్‌గాంధీతో పాటు కాంగ్రెస్ కూడా సంపూర్ణ మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. మరి మోదీ ఎందుకు యుద్ధాన్ని మధ్యలోనే ఆపేశారని ప్రశ్నించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కాల్ చేయగానే మోదీ ఇక్కడ యుద్ధం ఆపేశారని దుయ్యబట్టారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం కార్యకర్తలేనని, సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. ఇలా అందరూ కలిసికట్టుగా పనిచేసి బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొచ్చారని కొనియాడారు. గతంలో రైతులు, మహిళలు, నిరుద్యోగులను గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ప్రధాని మోదీ ఇప్పటివరకు 42 దేశాల్లో పర్యటించారని, కానీ మణిపూర్ వెళ్లడానికి మాత్రం ఆయనకు మనసు రాలేదని మండిపడ్డారు. ఆ రాష్ట్ర అంశంపై ఒక్కసారి కూడా ఆయన పెదవి విప్పలేదని ధ్వజమెత్తారు. తాను రాహుల్‌గాంధీ కలిసి



మణిపూర్ వెళ్లామన్నారు. సెక్యులర్, సోషలిస్టు పదాలను రాజ్యాంగం నుంచి ఆర్ఎస్ఎస్ తొలగించలేదన్నారు.

**- కల్వకుంట్ల గడిని బద్దలు కొట్టాం : సీఎం రేవంత్ రెడ్డి**

పదేళ్ల పాటు రాష్ట్ర ప్రజలను అరిగోస పెట్టిన కల్వకుంట్ల గడీని కాంగ్రెస్ పార్టీ బద్దలు కొట్టిందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రతి గుండెను తడుతూ ప్రజా పాలన సాగిస్తున్నామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లు పెరగబోతున్నాయని, మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయని చెప్పారు. కార్యకర్తలకు అన్ని పదవులు దక్కే వరకూ విశ్రాంతి తీసుకోబోనని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో 100 అసెంబ్లీ సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తున్నదన్నారు. వారి కోసం 18 నెలల్లో రూ.1.04లక్షల కోట్లు వెచ్చించామని వెల్లడించారు. వరి వేస్తే ఉరి వేసుకున్నట్టేనని నాటి సీఎం కేసీఆర్ రైతులను ఇబ్బంది పెట్టారని, తమ ప్రభుత్వం మాత్రం అలా చేయలేదన్నారు. రైతులు 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించి తెలంగాణను యావత్ దేశానికే అన్నపూర్ణగా నిలబెట్టామన్నారు. రైతుసాలో ప్రభుత్వం విఫలమవుతుందని కొన్ని పార్టీలు చూశాయని, తాము రైతుభరోసా ఇచ్చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను చిన్నచూపు చూసిందన్నారు. వారు బర్రెలు, గొర్రెలు మేపుతూ బతకాలని కోరుకున్నదన్నారు. కానీ, తమ ప్రభుత్వం అలా చేయడం లేదన్నారు. తొలి ఏడాదిలోనే 60 వేల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. 60వేలకు ఒక్కరు తక్కువ వచ్చినా, వారి కాళ్లు మొక్కి ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పుకొంటానన్నారు. కాంగ్రెస్ నేతలు కలిసి ఉండలేరని, ఈ పాలన మూణ్నాళ్ల ముచ్చటే అని కొందరు విమర్శించారని గుర్తుచేశారు. కానీ, తాము ఐకమత్యంతో పనిచేస్తూ ఆ అపోహలను పటాపంచలు చేశామన్నారు. జనగణనతో పాటు కులగణన.. ఎస్సీ వర్గీకరణ చేస్తామని గతంలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ మాటిచ్చారని, హామీ ఇచ్చినట్టుగానే ఏడాదిలోపే కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసి చూపించామని వివరించారు. 18 నెలల్లో దేశానికే ఆదర్శంగా నిలిచేలా తెలంగాణ మోడల్ ఆవిష్కరించామని వెల్లడించారు.

# ఖర్గే సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

- ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లిన పార్టీ ముఖ్య నాయకులు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్న కాంగ్రెస్ సభకు మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల ఏఎంసీ వైస్ చైర్మన్ మొహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ముఖ్య నాయకులు తరలి వెళ్లారు. సభకు తరలిన వారిలో ఆకుతోట కుమారస్వామి తక్కల్లపల్లి రాజు నరహరి బక్కిరెడ్డి మంద స్వామి యారా రవికుమార్ గజ్జి రాజకుమార్ మంద రవీందర్ బండి సుదర్శన్ ఖ్యాత రాజు రమేష్ పవన్ చంద్రమౌళి తరలివెళ్లారు,

## శాయంపేట నుంచి..

అక్షర దర్బార్,శాయంపేట : రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సభకు మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు తరలి వెళ్లారు. సభకు తరలిన వారిలో చిదం రవి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, హింగే భాస్కర్, శానం కుమారస్వామి, లడే రాజ్ కుమార్, మిట్టపల్లి సతీష్, మారపల్లి వరదరాజు, మసికే కుమార్, మామిడిపల్లి సాంబయ్య, మాడిశెట్టి చిరంజీవి, సుధాకర్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట నుంచి..

అక్షరదర్బార్, నర్సంపేట: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే సభకు నర్సంపేట నియోజకవర్గం నుండి శ్రేణులు శుక్రవారం భారీగా తరలివెళ్ళారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో హైదరాబాద్ చేరుకున్నారు. తరలివెళ్లిన వారిలో పిసిసి సభ్యులు పెండెం రామానంద్, సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ-నర్సంపేట బ్లాక్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, ప్రధాన నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278 ★ RNI NO. TELTEL/2022/81915